ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించొద్దు

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్
- ప్రజావాణికి 46ఫిర్యాదులు

గద్వాల, జూలై 22: ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరిచాలని, ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని కలెక్టర్ సంతోష్ వివిధ శాఖల అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 46 ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అద నపు కలెక్టర్ నర్సింగరావు, వెంకటేశ్వర్లుతో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. అయిజలో ఎస్సీ, బీసీ బాలికల, బాలుర కళాశాల లు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని వివిధ గ్రామాలకు చెం దిన మాజీ సర్పంచులు గతంలో తాము చేసిన పనులకు వెంటనే బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : వనపర్తి ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, జూలై 22: ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను అధి కారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, జెడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి ఫి ర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించా లన్నారు. అలాగే వన మహోత్సవంలో భాగంగా ఆయా ప్రభుత్వ శాఖలకు నిర్ధేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి ఆన్‌లైన్‌లో జియో ట్యాగింగ్ చేయాలన్నారు. మొక్కలు నా టేందుకు మంచి వాతావరణం ఉన్నందున లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయించాలన్నారు. పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తలపై స్పందించి చర్యలు తీసుకొని తనకు నివేదికను అందజేయా లన్నారు. గరిష్ఠంగా మూడు రోజుల్లో నివేదిక పంపించాల న్నారు. విధులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ప్రజావాణికి మొత్తం 48 ఫిర్యాదులు వచ్చా యని, ఆయాశాఖల అధికారుల సమ్యలను పరిష్కరించి బాధితులకు ఫోన్‌లో సమాచారం అందించాలన్నారు. అలా గే కలెక్టర్ చాంబర్‌కు సమాచారం అందించాలన్నారు. కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేశ్, తాసీల్దార్లు, ఎంపీడీ వోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి 6 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, జూలై 22: జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 6 ఫిర్యాదులు అందాయని అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ చెప్పారు. ఫిర్యాదుదారులతో ఆయన స్వయంగా మాట్లాడి

ఎమ్మెల్యేతో కలిసి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సంచిత్ గంగ్వార్

సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను తక్షణమే చట్టప్రకారం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. భూ ఫిర్యాదులు 2, పరస్పర గొడ వలు 3, భార్యాభర్తల గొడవలు 1 మొత్తం 6 ఫిర్యా దులు అందాయని చెప్పారు.

ప్రతిఫిర్యాదుపై స్పందించాలి

గద్వాల అర్బన్, జూలై 22: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై త్వరగా విచారణ చేపట్టి చట్ట ప్రకారం పరిష్కరిం చాలని, అలాగే సివిల్ వివాదాలు కోర్టులో పరిష్కరించుకో వాలని ఫిర్యాదుదారులకు సూచించాలని ఎస్పీ శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజవా ణి కార్యక్రమానికి 16ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారు ల నుంచి నేరుగా సమస్యలను తెలుసుకొని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి

- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

భూమిపూజ చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్, జూలై 22: విద్యతోనే సమా జాభివృద్ధి సాధ్యమవుతుందని ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారా వు, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. సోమవా రం మండ లంలోని కేజీబీవీలో అదనపు తరగతుల నిర్మాణానికి వారు శంకుస్థా పన చేశారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంపికైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. కేజీబీవీ విద్యా ర్థుల ఇతర సదుపాయాలకు మంత్రి తన నిధులనుంచి రూ.30లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు, తాసీల్దార్ సు భాష్‌నాయుడు, డీటీ అశోక్‌నాయుడు, ఎంపీడీవో కోటేశ్వర్, ఎంఈవో లక్ష్మణ్‌నా యక్, ఎస్‌వో హేమాలత, మాజీ జెడ్పీ టీసీ రవి, మాజీ ఎంపీపీ వెంకటేశ్‌నా యుడు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మండలంలో నెలకొన్న ప్రజాసమ స్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరు తూ సోమవారం సీపీఎం మండల కార్య దర్శి బాల్యానాయక్ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా కేఎల్ఐ, భీమా కాల్వల మరమ్మతు, జమ్మును తొలగించాలని కోరారు.

దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి, జూలై 22: స్థానిక ఎమ్మెల్యే ఓ దిక్కు శ్రీరంగనీతులు చెప్పుకుంటూ నే, మరొదిక్కు కార్యకర్తల చేత దళారీ వ్య వస్థను ప్రోత్సహిస్తున్న తీరును ప్రజలు గ మనిస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షు డు గట్టుయాదవ్ తెలిపారు. సోమవా రం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి ని వాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయ కులతో కలిసి గట్టుయాదవ్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన సీ ఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే 19వ తేదీన కొంతమంది లబ్ధి దారులకు పంపిణీ చేసి మిగతా చెక్కుల ను కాంగ్రెస్ నాయకుల ద్వారా ఇప్పించ డం విడ్డూరంగా ఉందని విమర్శించారు. మాజీమంత్రి గతంలో సీఎం రిలీఫ్, క ల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఫో న్ ద్వారా సమాచారం ఇచ్చి, క్యాంప్ ఆ ఫీస్‌కు వచ్చిన తర్వాత భోజనం పెట్టించి మరీ చెక్కులను అందజేసేవారన్నారు. కానీ నేడు ఎమ్మెల్యే మిగిలిన చెక్కులను కాంగ్రెస్ నాయకులతో పంపిణీ చేయడ మంటే దళారీ వ్యవస్థను ప్రోత్సహించిన ట్లు కాదా అని ఆరోపించారు. ఇప్పటి వర కు గత ప్రభుత్వం ద్వారా వచ్చిన 119 వివిధ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం తప్పా కొత్తగా మంజూరు చే యించలేదన్నారు. ఇచ్చిన హామీ ప్రకా రం కల్యాణలక్ష్మితోపాటు తులం బంగా రం అందజేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి హయాంలో మంజూరు కావాల్సిన చెక్కులు ఇంకా వేయి దాకా ఉన్నాయన్నారు. వాటిని నేరుగా కానీ పో స్టు ద్వారా లబ్ధిదారులకు అందజేయిం చాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎ స్ నాయకులు ఉంగ్లం తిరుమల్, అశోక్, కౌన్సిలర్ నాగన్నయాదవ్, సాయికుమా ర్, రహీం, మహేశ్వర్‌రెడ్డి, జోహెబ్, రా ము, రవి, వెంకటేశ్, శ్రీను పాల్గొన్నారు.

రుణమాఫీ వివరాలు తెలుసుకున్న చిన్నారెడ్డి

గోపాల్‌పేట, జూలై 22: మండల కేంద్రంలో ఏపీజీవీబీ, స్టేట్‌బ్యాం కును రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపా ధ్యక్షు డు చిన్నారెడ్డి సోమవారం సం దర్శించారు. ఈ సందర్భంగా మేనేజ ర్లను కలిసి రుణమాఫీ వివరాల గురించి తెలుసుకున్నారు. ఏపీజీవీ బీలో 2,665 రైతులకు సంబంధించి రూ.లక్ష వరకు రూ.14.98 కో ట్లు మాఫీ అయినట్లు, ఎస్‌బీఐలో 18 మందికి సంబంధించి రూ.12.73 ల క్షలు మాఫీ అయినట్లు ఆయా బ్యాంకు మే నేజర్లు వివరించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి రైతులతో మాట్లాడుతూ.. రుణ మాఫీకి సంబంధించిన సందేహాలను సంబంధిత వ్యవసాయ, బ్యాంకు అధికా రులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఆయనవెంట పార్టీ నాయ కులు ప్రవీణ్‌రెడ్డి, సుధాకర్‌రావు, నాగన్న గౌడ్, విజయవర్ధన్‌రెడ్డి, భాస్కర్, సహదే వుడు, కృపాకర్‌రెడ్డి, శ్రీకాంత్ ఉన్నారు.

బ్యాంకు మేనేజర్‌తో రుణమాఫీ వివరాలు తెలుసుకుంటున్న చిన్నారెడ్డి

ప్రజల కోసమే ప్రజాపాలన కేంద్రాలు

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల, జూలై 22: ప్రజలు తమ స మస్యలు చెప్పుకోవడానికి కలెక్టరేట్ స ముదాయంలోని జీ-42లో ప్రజాపాలన కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అదనపు కలెక్టర్ నర్సింగరావు పేర్కొన్నారు. కలెక్ట రేట్‌లో జీ-42లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని జెడ్పీ సీఈవో కాంతమ్మతో కలిసి అదనపు కలెక్టర్ పరి శీలించారు. ఈ సందర్భంగా అదనపు క లెక్టర్ మాట్లాడుతూ.. వివిధ పనుల ని మిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు అందజేసేందుకు నిత్యం కలెక్టరేట్‌కు వ చ్చేవారి కోసం ప్రజాపాలన సేవా కేం ద్రం అందుబాటులో ఉండాలనే ఆలోచ నతో ఇక్కడ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణాలు, మండల కేంద్రా ల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల్లోని వంట గ్యా స్ రాయితీ, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సబ్సిడీ తదితర పథకాలకు అర్హు లైన ప్రతి కుటుంబానికి పథకాలు అం దించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ కారణాలతో ఉచిత వి ద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలే కపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శి లోటుపాట్లను సరి చేసుకోవచ్చని సూచిం చారు. కలెక్టరేట్‌లోని సేవా కేంద్రం ఉద యం 10:30నుంచి సాయంత్రం 5గం టల వరకు అందుబాటులో ఉంటుందని చెప్పారు. డేటా సవరణ కోసం వచ్చే దర ఖాస్తుదారులు రేషన్, ఆధార్‌కార్డు, వి ద్యుత్‌సర్వీస్ , గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్ పీజీ కస్టమర్ ఐడీ ఫోన్ నెంబర్ తమ వెం ట తీసుకురావాలని సూచించారు. ఆయ న వెంట ఈడీఎం శివ ఉన్నారు

ఆరునెలల్లో సీఎం 18సార్లు ఢిల్లీ పర్యటన

వనపర్తి, జూలై 22: ప్రభుత్వం ఏర్ప డిన ఆరు నెలల్లో 18సార్లు ఢిల్లీ పర్యటన తోనే సీఎం రేవంత్‌రెడ్డికి టైంసరిపోయిం దని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు మున్నూర్ రవీందర్ ఎద్దే వా చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీకృష్ణ గార్డెన్స్‌లో నిర్వహించిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో జెడ్పీ మాజీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ చైర్మన్ పురుషోత్తం రెడ్డితో కలిసి రవీందర్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. పార్టీ, ప్రభుత్వంపై పట్టులేని రేవంత్‌రెడ్డి కాంట్రాక్టర్లు, పారిశ్రామికవర్గాల నుంచి 10శాతం కమిషన్ వసూలు చేస్తూ.. ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతున్నారని విమర్శిం చారు. సమావేశంలో బీజేపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, బాలరాజు, వాకిటి సుద ర్శన్, శ్రీనివాస్‌గౌడ్, రాజేందర్, వెంకటే శ్‌నాయక్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

అయిజ, జూలై 22 : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా కృషి చేయాలని బీజేపీ జిల్లా కా ర్యదర్శి స్వప్న కోరారు. సోమవారం పట్ట ణంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొన్నా రు. సమావేశంలో నర్సింహాయ్యశెట్టి, ప్రదీప్‌కుమార్, భగత్‌రెడ్డి, వెంకటేశ్ యాదవ్, లక్ష్మన్న గౌడ్ పాల్గొన్నారు.

విద్యారంగంలో మేధావి గడ్డగా మారుస్తాం

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రారంభం

ధరూరు, జూలై 22: నడిగడ్డ ప్రాంతాన్ని ఇంటలెక్చువల్, ఇన్నోవేషన్స్ గడ్డగా మారుస్తామని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రానికి కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరైన జ్యోతిభాపూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను కలెక్టర్ సంతోష్‌తోకలిసి ఎమ్మెల్యే బండ్ల సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుకుల క ళాశాల విద్యార్థులు ఎమ్మెల్యే, కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత కేసీఆర్ హయాంలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు పేర్కొన్నారు. గట్టు, కేటీదొడ్డి, మల్దకల్ మండలాల విద్యార్థుల సౌకర్యార్థం జ్యోతి బాపూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫస్టియర్‌లో 300మం దికి 180మంది అడ్మిషన్ పొందారు. ఇంకా మిగతావి కూడా భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల నాయ కులు శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్, రామన్న, సత్యారెడ్డి, అజయ్, ఉరుకుందు, దేవరాజు, కురుమన్న, రాఘవేంద్ర రెడ్డి, శ్రీరాములు, ఆనందరెడ్డి, దేవన్న, సంజీవ్, ప్రవీన్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జూరాల నీటి ప్రవాహం పరిశీలన

ధరూరు, జూలై 22: జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా లక్షా60వేల క్యూసెక్కుల వ రద వస్తుండడంతో 32గేట్ల ద్వారా దిగువకు నీటిని అధికారులు విడు దల చేస్తున్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సోమవారం ప్రాజెక్ట్‌ను సందర్శించి, గేట్లలో వె ళ్తున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించా రు. కార్యక్రమంలో నాయకులు రా మకృష్ణనాయుడు, ఉరుకుందు, కురుమన్న, అజయ్, ఈశ్వర్, నారా యణ, ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

జోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కలెక్టర్ సంతోష్

అన్నిహంగులతో కూరగాయల మార్కెట్

గద్వాల, జూలై 22: కూరగాయల మార్కెట్‌ను ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తామని కలెక్టర్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాతబస్‌స్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్‌ను గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రె డ్డితో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్కెట్‌లో రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టి ప్రజలు, వ్యాపారులకు ఇబ్బంది లేకుండా చేస్తామని తెలి పారు. డ్రైనేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించి నేరుగా రోడ్డు డ్రైనేజీకు అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. మున్సిపాలిటీ వారు ఎప్పటి కప్పుడు చెత్త సేక రించి తీసుకెళ్లాలని ప్రతిరోజూ పారిశుధ్య పనులు చేపట్టా లని మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్‌కు ఆదేశించారు.

మార్కెట్‌కు పూర్వవైభవం: ఎమ్మెల్యే బండ్ల

పాతబస్‌స్టాండ్‌లో ఉన్న మహారాజశ్రీ కూరగాయల మార్కెట్‌కు పూర్వవైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే తెలి పారు. మార్కెట్ కాంప్లెక్స్‌కు అవసరమైన పనులు చేపట్టి కూరగాయల వ్యాపారులు, ప్రజలకు సదుపాయలు కల్పిం చేలా అన్నిహంగులతో తీర్చిదిద్దుతామని చెప్పారు. వీరి వెంట అదనపు కలెక్టర్ నర్సింగరావు, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు మురళి, జయశ్రీ, పాండు తదితరులు ఉన్నారు.

ప్రతి విద్యార్థికి హాస్టల్‌లో సీటివ్వాలి

గద్వాల అర్బన్, జూలై 22: ప్రభుత్వ హాస్టళ్లలో దరఖా స్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటివ్వాలని కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వస తుల కల్పనపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ శాఖల అధికారులు, హాస్టళ్ల వార్డె నులు, వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతిఒక్క పేద విద్యార్థి చదువుకునే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుం దని, ఆగస్టులోగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

'అమ్మ-ఆదర్శ' పనులు పూర్తి చేయాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, జూలై 22: అమ్మ-ఆదర్శ పాఠశాల పనులు సజావుగా పూర్తైనటు ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులకు సూచించారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో వెబ్ ఎక్స్ ద్వారా అమ్మ-ఆదర్శ పాఠశాలల పనులపై సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 219 పాఠశాలల్లో అమ్మ-ఆదర్శ కింద పనులు పూర్తయ్యాయని, మిగిలిన 39 పాఠశా లలను వారం రోజుల్లో పూర్తిచేయా లన్నారు. పనులు పూర్తయిన పాఠశాలలకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ అందజేయాలని, దాంతోపాటు పను లు సజావుగా నాణ్యతతో పూర్తయినట్లు ధ్రువీకరణ పత్రం జత చేయాలన్నారు. ఎంఈవో, హెచ్ఎం, పా ఠశాల కమి టీ చైర్మన్ ధ్రువీకరణ పత్రంపై సంతకం చేయాల్సి ఉంటుం దన్నారు. అదేవిధంగా పని ప్రారంభంకాక ముందు ఫొ టో, పని జరుగుతున్నప్పటి ఫొటో, పూర్తయిన తర్వాత ఫొటో కచ్చితంగా జత చేయాలన్నారు. అప్పుడే బిల్లులు పాస్ చేయడం జరుగుతుందన్నారు.

ప్రతిపాదనలు పంపాలి

వనపర్తి, జూలై 22: జిల్లాలో కురుస్తున్న వర్షాలకు ఆస్తి నష్టం జరిగి ఉంటే వెంటనే నష్ట పరిహారానికి సంబంధిం చిన ప్రతిపాదనలు పంపాలని ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో మండల ప్ర త్యేక అధికారులు, తాసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎం పీడీవోలు, పంచాయతీ అధికారి, జెడ్పీసీఈవోతో వర్షాల వల్ల జరిగిన ఆస్తినష్టంపై సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉత్తర్వ సంఖ్య-2 ప్రకారం నష్టపరిహారం పొందేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

పేదరెడ్ల అభివృద్ధికి కృషి

గద్వాలటౌన్, జూలై 22: పేదరెడ్ల అభివృద్ధికి రెడ్డి సేవా సమితి కృషి చేస్తుందని సమితి జిల్లా అధ్యక్షుడు వెంకట రాజారెడ్డి అన్నారు. పేదరెడ్ల పిల్లల విద్యాభ్యాసం కోసం రాజవంశీయులైన డాక్టర్ సుహాసినీరెడ్డి, విక్రమసింహారెడ్డి కుమారుడు లక్ష్మీకేశవరెడ్డి సోమవారం సమితి కార్యవర్గా నికి ఆయన నివాసంలో రూ.2.5 లక్షల చెక్కును అందజే శారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి రంగా రెడ్డి, శ్రీరాంరెడ్డి, బహదూర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఈవోలను సంప్రదించండి: ఏడీఏ

మల్దకల్, జూలై 22: రుణమాఫీ కాని రైతులు అందో ళన చెందాల్సిన అవసరం లేదని తమ సందేహాలను ఆ యా గ్రామాల ఏఈవోలకు లబ్ధిదారులు పూర్తివివరాలను అందజేయాలని ఏడీఏ సంగీతలక్ష్మి తెలిపారు. సోమవా రం ఆమె మండలంలోని ఎల్కూర్ ఏబీజీవీబీని సందర్శిం చి ఆమె రైతులతో రుణమాఫీపై చర్చించారు. అనంతరం రుణమాఫీ వివరాలను బ్యాంకు అధికారులను అడిగి తెలు సుకున్నారు. ఆమెవెంట ఏవో రాజశేఖర్, ఏఈవో కిశోర్‌కు మార్ ఉన్నారు.

టీఎల్ఎంని ఉపయోగిస్తూ బోధించాలి

గద్వాలటౌన్, జూలై 22: టీఎల్ఎంను ఉపయోగిస్తూ బోధించాలని విద్యాశాఖ సమన్వయ కర్త ఎస్తేరురాణి సూచించారు. శిక్ష సప్తా కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో టిఎల్ ఎం బోధన విధానాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై సూచనలు, సలహాలు చేశా రు. బోధనా సామగ్రిని తాకి నేర్చుకోకుంటే శాశ్వ తంగా గుర్తిండి పోతాయన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ం వెంకటనర్సయ్య, హెచ్ఎం రాజేందర్, ఉపాధ్యా యుడు నరింహులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో 9.5 మి.మీ.

వనపర్తి, జూలై 22: బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో జిల్లాలో ముసురు వర్షం కుస్తున్నది. పెబ్బేర్ మండల కేంద్రంలో అత్యధికంగా 9.5 మి.మీ. శ్రీరంగపు రంలో 7.3, రేవల్లిలో 7.0, వీపనగండ్లలో 6.5, చిన్నం బావిలో 6.3, పానగల్‌లో 5.5, మదనాపురంలో 4.0, ఆత్మకూర్‌లో 4.0 గోపాల్‌పేటలో 3.8, అమరచింతలో 3.8, కొత్తకోటలో 3.8, ఖిల్లాఘణపురంలో 3.5, పెద్దమం దడిలో 3.0, వనపర్తిలో 2.8 నమోదైనట్లు తెలిపారు. జిల్లా వాతావరణ శాఖాధికారులు తెలిపారు.

జోగులాంబను దర్శించుకున్న ప్రముఖులు

అలంపూర్, జూలై 22 : జోగులాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను సోమవారం ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజి నీర్ రాజేంద్రనాయక్, ఎస్పీ శ్రీనివాసరావు దంపతులు వేర్వేరుగా దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో పురేం దర్‌కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

మట్టిగోడ కూలి తల్లీ కూతళ్లకు గాయాలు

ధరూరు, జూలై 22: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురువానకు ఇంటిగోడ కూలి తల్లీకూతుళ్లకు గాయాలైన ఘటన మండలంలోని నెట్టెంపాడులో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన తిక్క నర్సిం హులు ఇల్లు ఆదివారం రాత్రి కురిసిన ముసురు వానకు ఇంటి గోడ ఒక సైడు కూలిపోయింది. ఈ ఘటనలో భార్య గోపమ్మ, కూతురుకు గాలయ్యాయి. పంచాయతీ కార్యదర్శి అంజిని వివరణ కోరగా.. గ్రామంలో మట్టి ఇండ్లు ఉన్న వారు ప్రస్తుతం ఫంక్షన్‌హాళ్లలో ఉండాలని తెలిపారు.

విద్యార్థి అదృశ్యం: కేసు నమోదు

పెబ్బేరు, జూలై 22: మున్సిపాలిటీలోని చెలిమిల్లకు చెందిన ఓ విద్యార్థి అదృశ్యమైన ఘటనపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాదరెడ్డి తెలిపారు. కొండ పల్లి రామచంద్ర కుమారుడు జితేంద్ర (15) వనపర్తిలోని ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. సెలవు ల కారణంగా ఇంటికి వచ్చిన అతడిని తిరిగి పాఠశాలకు పంపేందుకు ఈనెల 15వ తేదీ తండ్రి రామచంద్ర బైక్‌పై ఎక్కించుకొని పెబ్బేరు బస్టాండ్‌లో దింపి వెళ్లాడు. 20న పాఠశాల వార్డెన్ ఫోన్ చేసి జితేంద్ర పాఠశాలకు రాలేదని చెప్పాడు. కుమారుడి ఆచూకీ దొరక్కపోవడంతో పోలీసు లకు ఫిర్యాదు చేశాడు.

సిలిండర్‌లో మంటలు

ఖిల్లాఘణపురం, జూలై 22: సిలిండర్‌లో మంటలు సంభవించడంతో ప్రాణ, ఆస్తినష్టం తప్పిన ఘటన మండ లంలోని ఆగారంలో చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన కురుమ శివలీల ఇంట్లోని సిలిండర్‌లో మంటలు వచ్చాయి. మంటలు వ్యాపించిన వెంటనే స్థానికులు పోలీసులకు స మాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన గ్రామా నికి చేరుకొని మంటలను అదుపుచేశారు.

సమాధులు ధ్వంసంపై విచారణ

ఆత్మకూరు, జూలై 22: పట్టణంలో ముస్లింలకు చెందిన శ్మశానవాటికలో సమాధులు ధ్వంసమైన ఘటనలో అధికా రులు విచారణ చేపడుతున్నారు. సోమవారం తాసీల్దార్ రాజు, ఎస్సై నరేందర్ ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీ లించారు. ముస్లిం మతపెద్దల ఫిర్యాదుల మేరకు సర్వే నెంబర్లు 1, 2, 517లో ఉన్న రెండెకరాల రెండు గుంటల పురాతన శ్మశానవాటికను సర్వే చేసేందుకు అధికారులు పూనుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారం రోజ